# డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిన కాంగ్రెస్..

- రైతుకు బేడీలు విషయాన్ని పక్కదారి పట్టించడానికే అల్లు అర్జున్ అరెస్ట్
- చట్టం కాంగ్రెస్ నాయకుల ఆగడాల విషయంలోనూ స్పందించాలి
- బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ



**కొత్తగూడెం, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

డైవర్షన్ రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపిందని, లగచర్ల గిరిజన రైతు చేతికి బేడీల విషయాన్ని పక్కదారి పట్టించడం కోసమే నటుడు, జాతీయ అవార్డు గ్రహీత అల్లు అర్జున్‌ను అక్రమ అరెస్టు చేయడం జరిగిందని, చట్టం కాంగ్రెస్ నాయకుల ఆగడాల విషయంలోనూ స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ శుక్రవారం ఒక ప్రకటనలో మండి పడ్డారు. జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ హీరో అల్లు అర్జున్‌ను బట్టలు మార్చుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా అక్రమంగా అరెస్టు చేసి తీసికెళ్లడం దారుణమన్నారు. లగచర్ల ఘటనపై రాష్ట్ర ప్రజల నుంచి వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని కాంగ్రెస్ నాయకులు కవర్ చేసుకోవడం సిగ్గుచేటైన విషయమని ఖండించారు. రాష్ట్రంలో చట్టం తన పని తాను చేస్తే ముందుగా జైలుకు వెళ్లాల్సిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, తన సొంత గ్రామంలో సాయి రెడ్డి అని వ్యక్తి తన చావుకు కారణం రేవంత్ రెడ్డి, అతని సోదరులే అని వీలునామా రాసి చనిపోవడం జరిగిందని, ముందుగా చట్టం తన పని తాను చేసి రేవంత్ రెడ్డి అతని సోదరులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని అన్నారు. గుండెపోటు వచ్చిన లగచర్ల గిరిజన రైతుకు బేడీలు వేసిన విషయంపై రాష్ట్రవ్యాపితంగా వచ్చిన అసంతృప్తిని ప్రక్కదోవ పట్టించడం కోసం ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ అక్రమంగా అరెస్టు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాన్ని తన చుట్టంగా చేసుకుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు ఒక న్యాయం, లగచర్ల గిరిజన రైతులకు, అల్లు అర్జున్‌కి మరొక న్యాయమా ? అని ప్రశ్నించారు. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు కాంగ్రెస్ నాయకుల ఆగడాల విషయంలోనూ స్పందించాలని, చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ హితవు పలికారు.

# ఏండ్ల నాటి నిరీక్షణకు తెర..!?

- భద్రాచలం కొవ్వూరు మధ్య కూత పెట్టనున్న రైలు
- రూ.2155 వేలకోట్లు మంజూరు.. దశలవారీగా పనులు
- బడ్జెట్ కేటాయించినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటన
- హర్షం వ్యక్తం చేసిన మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, తాండ్ర వినోద్‌రావు





**కొత్తగూడెం, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కొవ్వూరు భద్రాచలం రైలు మార్గానికి కేంద్ర ప్రభుత్వం మార్గం సుగమం చేసింది ఈ ప్రాజెక్టుకు అవసరమైన బడ్జెట్ కేటాయించినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం పట్ల ఖమ్మం పార్లమెంట్ బిజెపి కంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ ఈ రైల్వే లైన్ ఉండబోతుందని, రానున్న ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం ప్రాజెక్టు పూర్తవుతుందని, పనులన్నీ దశలవారీగా సాగుతాయని తెలియజేశారు. అదేవిధంగా కొవ్వూరు భద్రాచలం మార్గానికి 2155 వేలకోట్లు మంజూరు చేస్తున్నట్లు రైల్వే మంత్రి తెలియజేశారు.

దేశంలో కాంగ్రెస్ 70 సంవత్సరాల పరిపాలనలో ఉండి చేయలేని పనులను నరేంద్ర మోడీ 10 సంవత్సరాలలో చేసారని, పెండింగ్‌లో ఉన్న అనేక రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను పూర్తి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని, ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న కొవ్వూరు భద్రాచలం రైల్వే లైన్‌కి నిధులు విడుదల చేయడమే దానికి నిదర్శనమని కొనియాడారు. ఈ రైల్వే లైన్‌కి ఇంత త్వరగా మార్గం సుగమం చేసినందుకు నరేంద్ర మోడీకి వారు ధన్యవాదములు తెలియజేశారు. కొవ్వూరు భద్రాచలం రైల్వే లైన్ పూర్తయితే ఏపీ, తెలంగాణకు మధ్య దూరం తగ్గుతుందని, రవాణా వ్యవస్థ కూడా మెరుగుపడుతుందన్నారు. కొవ్వూరు, భద్రాచలం రైల్వే లైన్‌కు నిధులు విడుదల చేసినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల తరపున తాండ్ర వినోద్ రావు, అజ్మీరా సీతారాంనాయక్‌లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్‌కి ధన్యవాదములు తెలియచేసినారు.



## ఇందిరమ్మ ఇల్లు సర్వేను పరిశీలించిన కౌన్సిలర్ బండారి

**కొత్తగూడెం, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలోని 35వ వార్డులో ఇందిరమ్మ యాప్ అందుబాటులకు వచ్చిందని, ఇల్లు లేని వారికి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు సిబ్బంది చేస్తున్న సర్వేకు ప్రజలంతా సహకరించాలని 35 వార్డు కౌన్సిలర్ బండారి కోరారు. ఇందిరమ్మ ఇల్లు కోసం ప్రజా పాలనలో ఆర్జీ పెట్టుకున్నా లబ్ధిదారులకు సమస్యలు ఎదురవుతున్నవని, సొంత స్థలం ఉండి రిజిస్ట్రేషన్ లేకపోవడం, 76 జీవో దరఖాస్తు చేసుకున్న వారికి ఇంత వరకు పట్టాలు రాకపోవడం వల్ల ఇందిరమ్మ ఇళ్ల విషయంలో చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, అధికారులు చొరవ తీసుకొని అర్హులైన లబ్ధిదారులు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని బండారి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి, వార్డ్ స్పెషల్ ఆఫీసర్ హరికృష్ణ, కమిటీ సభ్యులు  అడపా నవీను, రాకేష్, రజిత, రమాదేవి పాల్గొన్నారు.



## కల్లోజి ఆధ్వర్యంలో ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

టియూడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్ - 143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టియూడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్ - 143 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ జన్మదిన వేడుకలు శుక్రవారం కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నడుమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోటియూడబ్ల్యూజే (టిజేఎఫ్) హెచ్ - 143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు మోటమర్రి రామక్రిష్ణ, ప్రచార కార్యదర్శులు చింతలచిరంజీవి, కృష్ణంరాజు, సాక్షి బ్యూరో ఇన్చార్జి గోవింద్, సాక్షి రాము, నమస్తే తెలంగాణ వీరూ నాయక్, మన తెలంగాణ క్రాంతి, శేఖర్, ప్రజాజ్యోతి బ్యూరో అశోక్,కెరటం శామ్, రాజ్ న్యూస్ కొట్టి నవీన్, యాకుబ్ పాషా,బాలకృష్ణ, సూర్య పత్రిక సురేష్, సర్వేష్, శ్రీకాంత్, నాగరాజు, రాజ్ కుమార్, సురేందర్, చావ పాపారావు, నరసింహ, చాంద్, ధర్మ, కలకొని నరేష్, మొగిలి, కోటేష్ యాదవ్, కనకరావు, కంచు శ్రీను, జనంసాక్షి రమణ జిల్లా నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో విప్లవాత్మక మార్పులు

- కాంగ్రెస్ 70 సంవత్సరాల పరిపాలనలో సాధ్యంకానివి సైతం సుసాధ్యం
- కొవ్వూరు భద్రాచలం రైలు మార్గానికి నిధులు కేటాయించడం హర్షణీయం
- బిజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్

**కొత్తగూడెం, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

దేశంలో కాంగ్రెస్ 70 సంవత్సరాల పరిపాలనలో ఉండి చేయలేని పనులను నరేంద్ర మోడీ 10 సంవత్సరాలలో చేసారని, పెండింగ్‌లో ఉన్న అనేక రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను పూర్తి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని, ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న కొవ్వూరు భద్రాచలం రైల్వే లైన్‌కి రూ.2155 వేలకోట్లు నిధులు విడుదల చేయడం హర్షణీయమని బిజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థికంగా వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ ఈ రైల్వే లైన్ ఉండబోతుందని, రానున్న ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం ప్రాజెక్టు పూర్తవుతుందని, పనులన్నీ దశలవారీగా సాగుతాయని తెలియజేశారు. అదేవిధంగా కొవ్వూరు భద్రాచలం మార్గానికి రూ.2155 వేలకోట్లు మంజూరు చేసిన కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్‌కి బిజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ ధన్యవాదములు తెలియచేసినారు. ఈ రైల్వే లైన్‌కి ఇంత త్వరగా మార్గం సుగమం చేసినందుకు నరేంద్ర మోడీకి జిల్లా ప్రజల



తరపున ధన్యవాదములు తెలియజేశారు.